ఆయన సపోర్ట్ వల్లే..

ఈ స్థాయికి వచ్చాను

మలయాళ బ్యూటీ మమితా బైజు, నివిన్ పౌలీ, కాంబినేషన్‌లో వచ్చిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో ఘన-విజయాన్ని అందుకంది. కేవలం రూ. 25 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, ఓనం కానుకగా విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ. 325 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ అద్భుత విజయం సాధించిన సందర్భంగా సక్సెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో హీరోయిన్ మమితా బైజు పాల్గొని ఎమోషనల్ కామెంట్స్ చేశారు. తన సినీ ప్రయాణంలో ప్రధాన పాత్రలు చేయగలననే నమ్మకం తనకే లేని సమయంలో, డైరెక్టర్ గిరీష్ ఏడీ తనపై ఎంతో నమ్మకం ఉంచారని చెప్పారు. ఏమీ తెలియని ఒక సామాన్య వ్యక్తికి ఎవరైనా అండగా నిలబడి ప్రోత్సహిస్తే ఆ వ్యక్తికి సమాజంలో ఒక ప్రత్యేక గౌరవం, విలువ లభిస్తాయని.. గిరీష్ విషయంలో తనకు సరిగ్గా అలాగే అనిపించిందని తెలిపారు. 'ప్రేమలు' చిత్రం నుంచి 'బెత్లెహెం కుటుంబ యూనిట్' వరకు తనను నమ్మి అవకాశాలు ఇచ్చినం-దుకు గిరీష్‌కి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.

మౌళి 'దొంగ నా కొడుకు' టీజర్ విడుదలకు ముహూర్తం ఫిక్స్..

యంగ్ టాలెంటెడ్ యాక్టర్ మౌళి తనుజ్ ప్రధాన పాత్రలో నటిస్తు న్న లేటెస్ట్ మూవీ 'దొంగ నా కొడుకు'. ఈ చిత్రాన్ని టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మి స్తోంది. శ్రీను కంబాల దర్శకత్వంలో రాబరీ, క్రైమ్, కామెడీ జోనర్‌తో ఈ మూవీ తెరకెక్కుతోంది. నవంబర్ 13న ఈ సినిమాను థియేట ర్లలోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన మేకర్స్.. తాజాగా ప్ర మోషన్స్‌లో స్పీడ్ పెంచారు. ఇందులో భాగంగా సినిమాకు సం బంధించిన టీజర్ అప్‌డేట్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. అక్టోబర్ 21న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "అతని పిచ్చిని బిగ్ స్క్రీన్‌పై ప్రదర్శించి నవ్వించడానికి మౌళి తనుజ్ రాబోతు న్నాడు" అని రాసుకొచ్చారు.

ఇది కలలో కూడా

ఊహించలేదు

సినిమాలకు కాస్త దూరం అయిన టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు కుకింగ్ రియాలిటీ షో 'సెలబ్రిటీ మాస్ట ర్‌చెఫ్ తమిళ'తో హోస్ట్‌గా బుల్లితెరపై కొత్త ప్రయాణం ప్రా రంభించారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఈ ప్రాజెక్ట్‌తో ఉన్న తన అనుబంధం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పం చుకున్నారు. "ఇది నాకు కచ్చితం గా అత్యంత ప్రత్యేకమైన క్షణం. నేను చిన్నగా ఉన్నప్పుడు 'మాస్టర్‌చెఫ్' చూడటం మా ఇంట్లో ఒక ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. మా అమ్మ, నేను కలిసి ఎప్పుడూ 'మాస్టర్‌చెఫ్' చూసేవా ళ్లం, అది మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్ టైమ్. అలాంటిది ఇన్ని సంవ త్సరాల తర్వాత, సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళకు సె లబ్రిటీ హోస్ట్‌గా మారడం అనేది నేను కలలో కూడా ఊహించలేదు. ఇది అసలు జరుగుతుందని నేను ఎప్పుడూ అనుకో లేదు. అందుకే ఇది నాకు చాలా స్పెషల్. 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ నేను ఇప్పటివరకు చేసిన వాటికి పూర్తిగా భిన్నమైనది, అందుకే దీన్ని నో చెప్పడం నా వల్ల కాలేదు. ఆహారానికి మనుషులను దగ్గర చేసే, జ్ఞాపకాలను సృష్టించే అద్భు తమైన శక్తి ఉంది" అని చెప్పు కొచ్చారు.

'రాపో-23'లోకి అత్యంత క్రూరమైన విలన్‌గా రితేష్ దేశ్‌ముఖ్

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లో ఎవరూ ఊహించని విధంగా సరికొత్త అడుగు వేశారు. ఇప్పటివరకు హీరోగా మెప్పించిన ఆయన, ఇప్పుడు ఏకంగా మెగాఫోన్ పట్టి 'RAPO23' చిత్రంతో దర్శకుడిగా అవతారమెత్తుతున్నారు. రామ్ సొంత తమ్ముడు కృష్ణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా ఒక మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో రామ్ 'వీర' పాత్రలో నటిస్తుండగా.. హీరోయిన్‌గా సంయుక్త మీనన్ కనిపించనుంది. షూటింగ్ శరవేగంగా జరు పుకుంటున్న ఈ సినిమాలో రితేష్ కీలక పాత్రలో కని పించబోతున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈనే పథ్యంలో.. తాజాగా, మేకర్స్ పుకార్లకు చెక్ పెడుతూ.. స్పెషల్ వీడియోను షేర్ చేశారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ఈ ప్రాజెక్ట్‌తో నేరుగా టా లీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. హైదరాబాద్‌లో మొదలైన ఈ సినిమా షూటింగ్‌లో రితీష్ జాయిన్ అవ్వగా, మేకర్స్ ఆయనకు స్వాగతం పలుకుతూ గ్రాండ్‌గా ఒక వెల్‌కమ్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ పోస్ట్‌కు ''ఎంతో బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రితేష్‌ని ఒక అత్యంత ఉత్కంఠభరితమైన పాత్ర కోసం స్వాగతిస్తున్నాం. RAPO23 కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది'' అనే క్యాప్షన్ జత చేశారు. ఇందులో ఆయన అత్యంత క్రూరమైన, భయంకరమైన విలన్ పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల చేసిన వీడియోలో రామ్ పోతినేని కెమెరా వెనుక డైరెక్టర్ సీట్లో పవర్‌ఫుల్‌గా కనిపిస్తుండగా, రితీష్ ప్రత్యేకంగా వేసిన ఒక మెంటల్ హాస్పిటల్ సెట్‌కు సంబంధించిన దృశ్యాలను చూపించారు. దీనిని బట్టి రితీష్ క్యారెక్టర్ సైకోపాత్ రేంజ్‌లో ఎంత థ్రిల్లింగ్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ అప్డేట్‌తో ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి.

పొంగల్ రేసు నుంచి తప్పుకున్న సూపర్ స్టార్

రీసెంట్‌గా వచ్చిన 'జైలర్2'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్.. త్వరలో 'ధర్మన్'తో వచ్చేం దుకు సిద్ధం అవుతున్నారు. దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్‌నేషనల్' బ్యానర్‌పై నిర్మి స్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ సరవేగంగా జరుగుతుండగా.. 2027 సంక్రాంతి సం దర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురా వాలని ప్లాన్ చేశారు మేకర్స్. అయితే.. తాజా సమాచారం మేరకు పొంగల్ రేసు నుంచి ఈ సినిమా తప్పుకుందని తెలుస్తుంది. ఈ మేరకు.. 'ధర్మన్ షూటింగ్ ఇంకా 40% పూర్తి కావాల్సి ఉంది, ఇది నవంబర్ చివరి నాటికి పూర్తవుతుందని భావిస్తున్నాము. పోస్ట్‌ప్రొడక్షన్ అండ్ CGI పనులు కూడా ఇంకా పూర్తి కావాల్సి ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ షెడ్యూల్‌లు పూర్తయిన వెంటనే పుటేజీని ప్రాసెసింగ్‌కు పంపుతూ, సమాంతరంగా CGI పనులు జరుగుతున్నా యి. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 14న థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాము' అని చిత్ర బృందం తెలిపినట్లు ఓ పోస్ట్ వైరల్ అవు తుండగా.. సూపర్ స్టార్ ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఈ చిత్రంలో రామ్ పోతినేని విలన్ పాత్రలో నటిస్తుండగా.. రాశీ ఖన్నా, రుక్మిణి వసంత్, శ్రీలీల, సిమ్రాన్ వంటి హీరోయిన్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేసిన 'రియాలిటీ' టీమ్..

టాలీవుడ్‌లో నటుడిగా, నిర్మాతగా ఇప్పటికే తన ప్రత్యేకతను చాటుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, ఇప్పుడు తన కెరీర్‌లో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏకంగా మెగాఫోన్ పట్టి 'రియాలిటీ' అనే వైవిధ్యమైన టైటిల్‌తో ఒక చిత్రాన్ని తెరకెక్కి స్తున్నారు. హీరోగా నటిస్తూనే మొదటిసారి ఆయన దర్శక త్వ బాధ్యతలు కూడా చేపడుతుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ చిత్రంలో శరత్‌కుమార్, సాయికుమార్ వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపిస్తుండగా, దేవిక భట్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తు తం షూటింగ్ వేగంగా జరుగుతుండగా.. తాజాగా, మేకర్స్ మ్యూజికల్ జర్నీని ప్రా రంభిస్తూ.. ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి పాట 'భజ గోవిందం' ప్రోమోను విడుదల చేశారు. మనం రోజు చూసే సాధారణ జీవితంలో ఉండే అందమైన భావాలను, పల్లెటూరి స్వచ్ఛతను చూపిస్తూ ఈ పాటను రూపొందించినట్లు చెప్పారు. పూర్తి పాటను అక్టోబర్ 22న విడుదల చేయబో తున్నట్లు తెలిపారు. ఈ సంపూర్ణ సంగీత మాయాజాలాన్ని అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఇక ఈ సినిమాను క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న థియే టర్లలో విడుదల చేయడా నికి ఏర్పాట్లు చేస్తు న్నారు.

సినిమాలకు దూరమైనప్పటికీ పలు యాడ్స్, బుల్లితెర షోస్ ద్వారా ప్రే-క్షకులను అలరిస్తున్న రియా చక్రవర్తి నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పా-ల్గొన్న ఆమె.. దుర్గా పూజ వేడుకలు అంటే కేవలం అమ్మవారి శక్తిని కొలవడం మాత్రమే కాదని, ప్రతి మహిళ తనలోని అంతర్గత శక్తిని గుర్తిం-చడమని నటి రియా చక్రవర్తి పేర్కొన్నారు. ఒకప్పుడు ధైర్యం అంటే భయం లేకపోవడం అనుకునేదాన్నని, కానీ ఇప్పుడు పరిస్థితులను తట్టుకుని మళ్లీ కొత్తగా మొదలుపెట్టడమే అసలైన శక్తి అని తెలిపారు. కష్టాల్లో సహాయం కోరడంలో తప్ప-లేదని, ప్రపంచం నమ్మకపోయినా తనపై తనకు నమ్మకం ఉండటమే ముఖ్యమని చెప్పారు. అలాగే తన జీవితంలో ఎదురైన అనుభవాల గురించి మాట్లాడుతూ.. కొత్త ప్రారంభాలు అంటే గతాన్ని పూర్తిగా మరచిపోవడం కాదని, జరిగిన ప్రతి విషయాన్ని అం-గీకరించి ముందుకు సాగడమే అని రియా తెలిపారు. జీవితం ఎప్పుడూ మనం అనుకున్న-ట్టుగా సాగదని, కొన్నిసార్లు అనుకోని మలుపులే మనల్ని సరికొత్త మార్గంలో నడిపిస్తాయని ఆమె చెప్పారు. ఇక మహిళల భద్రత, సమానత్వం గురించి మాట్లాడుతూ.. మహిళల రక్షణ అనేది కేవలం వారి బాధ్యతే కాదని, సమాజంలో బలమైన వ్యవస్థలు రావాలని అభిప్రాయ-పడ్డారు. మహిళలు తమ కాళ్లపై నిలబడటం, ఇతరుల తీర్పులకు భయపడకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడమే నిజమైన స్వేచ్ఛను పొందడం అని ఆమె అన్నారు.

పరిస్థితులను తట్టుకుని మళ్లీ కొత్తగా మొదలుపెట్టడమే అసలైన శక్తి

'ప్రేమలు2'.. ఏడాది వృథా చేశాం: దర్శకుడు గిరీష్

మలయాళంతో పాటు, తెలుగులోనూ మంచి విజయాన్ని అందుకున్న చిత్రం 'ప్రేమలు'. ముఖ్యంగా యువత ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయింది. దీంతో ఈ మూవీకి కొనసాగింపుగా 'ప్రేమలు 2' చేయనున్న ట్లు టీమ్ ప్రకటించింది. అయితే, ఏడాది పాటు ఈ మూవీ కథ, కథనాలపై పనిచేసిన తర్వాత ప్రాజెక్ట్‌ను రద్దు చేశామని దర్శకుడు గిరీష్ ఏడీ అన్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆసక్తి కర విషయాన్ని వెల్లడించారు.''ప్రేమలు' విడుదలైన ఏడాది తర్వాత 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' మొదలు పెట్టాం. అప్పటివరకూ 'ప్రేమలు 2' పైనే వర్క్ చేశాం. అయితే, అను కోకుండా ఈ ప్రాజెక్ట్‌ను వదిలి పెట్టేయాల్సి వచ్చింది. దాదాపు ఏడాది కాలాన్ని వృథా చేశామనిపించింది. అంత సమయం వెచ్చించాల్సిన అవసరం లేదేమో. 'ప్రేమలు' సీక్వెల్ కన్నా ముందే నాకు 'బెత్లహోమ్' మేకింగ్ ఆలోచన వచ్చింది''. ''కాకపోతే 'ప్రేమలు' హిట్ కావడంతో టీమ్ అంతా దాన్నే కొనసాగిద్దామని అనుకున్నాం. అందుకు తగినట్లే అన్నీ సిద్ధం చేసుకుంటూ వచ్చాం. 'ప్రేమలు 2'ను విడుదల చేసిన తర్వాత నాలుగు నెలలకు 'బెత్లహోమ్'ను విడుదల చేయాలని కూడా అనుకున్నాం. ఎందుకో సమయం సరిగా కుదరక, పూర్తి దృష్టి 'బెత్లహోమ్'పైనే పెట్టి షూటింగ్ పూర్తి చేశాం. ఈ సినిమా ఇంత సక్సెస్ అవుతుందని మాత్రం మేము కూడా అస్సలు ఊహించ లేదు'' అని అన్నారు.నివిన్ పౌలీ, మమితబైజు జంటగా నటించిన 'బె త్లహోమ్ కుటుంబ యూనిట్' అత్యధిక వసూళ్లు సాధించిన మలయాళ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఫుల్ రన్‌లో రూ.330 కోట్లు రాబట్టింది. తెలుగులోనూ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగు ఆడియోలోనూ స్ట్రీమింగ్ అవుతోంది.